తథాగత్ గౌతమ్ బుద్ధ విహార్ స్థాపన కోసం విరాళం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలో తతాగత్ గౌతమ బుద్ధ విహార్ - మద్నూర్ స్థాపిన కోసం మాజీ ఎంపీపీ ప్రజ్ఞా కుమార్ తన వంతు రూ.50,000 నగదును బుద్ధ విహార్ కమిటీ సభ్యులకు ఆదివారం విరాళంగా అందజేశారు. గౌతమ్ బుద్ధ విహార్ స్థాపనకు రూ.50 వేలు విరాళంగా అందజేసిన మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్‌కు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.


విరాళం అందజేస్తున్న మాజీ ఎంపీపీ

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

సోమవారం | సెప్టెంబర్ 23, 2024 | www.navatelangana.com

ఎడపల్లి మండలంలో వరి కోతలు షురూ

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలో వరి కోతలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన మదన్ భాస్కర్ తన వరి పంట కోతకు రావడంతో వరికోత మిషన్ ద్వారా వరి కోత పనులను ప్రారంభించారు. పండించిన వరి పంటకు మద్దతు రావడంతో ఆయన వరి ధాన్యాన్ని విక్రయించారు.


జంలం రెవెన్యూ శివారులో వరి పంట కోస్తున్న దృశ్యం

చేతికొచ్చే సమయాన..
నేలకొరిగిన వరి పంట..

- తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పోల్కంపేట్, కన్నాపూర్ గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి వరి పంట నేలకొరిగింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వరి పంట పొట్టకొచ్చి విత్తనం గొల గట్టిపడే దశలో ఉంది. ఈ సమయంలో పంటంతా నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి మరీ వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటను సాగుచేస్తే కొన్నిరోజులైతే కోతకు వచ్చే సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షానికి నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేలకొరిగిన పంటలను సంబంధిత వ్యవసాయ అధికారులు పరిశీలించి ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు.


నేలకొరిగిన వరి పంట

అడుగుకో గుంత..
ప్రయాణానికి చింత..

- అధ్వాన్నంగా మారిన తగ్గెల్లి రోడ్

నవతెలంగాణ-బోధన్

సాలూరా మండలంలోని తగ్గెల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలుపడి అధ్వాన్నంగా మారింది. సాలూర శివారు నుంచి తగ్గెల్లి వరకు అడుగుకో గుంత ఉండటంతో వాహన దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిండింది. ఈ గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే జంకాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు అంటున్నారు. అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.


గుంతలమయంగా మారిన రోడ్డు

కల్లుసీసాలో జనిగే..
కల్లుప్రియుల ఆగ్రహం..

- ఎక్సైజ్ శాఖ అధికారుల తనిఖీలు కరువు

నవతెలంగాణ-కామారెడ్డి

నిబంధనలను తుంగలో తొక్కుతూ.. కల్లు డిపో నిర్వాహకులు కల్తీ కల్లును విక్రయిస్తున్నారు. అంతేకాకుండా కల్లుకు బానిసైనవారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అందుకు నిదర్శనం కల్లుతాగుతుండగా.. సీసాలో జనిగే రావడమే. ఈ ఘటన పట్ల కల్లుప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ఎల్లమ్మ టెంపుల్ వద్ద కల్లుబట్టీలో ఆదివారం చోటుచేసుకుంది. కల్లు సీసాలలో బర్రె జనిగే వచ్చిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు సీసాలు శుభ్రంగా కడగకపోవడంతోనే ఇలా జరిగిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా.. డిపో, కల్లు దుకాణంపైన ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో నుంచి బయటపడి కల్లుబట్టిలను, డిపోలను తనిఖీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


కల్లుసీసాలో జరిగే

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక


ఎన్నికైన అంబేద్కర్ నూతన కమిటీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఆదివారం సాయంత్రం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, బి.బాలరాజ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, కంతి పద్మారావు ఆధ్వర్యంలో నూతన కమిటీలకు ఎన్నికలు నిర్వహించారు. అందులో భాగంగా ఎల్లారెడ్డి డివిజన్ కమిటీ అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సాతెల్లి పద్మారావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కన్నారెడ్డి రమేష్, మండల కమిటీ అధ్యక్షులుగా ఎడ్ల కిషన్, ప్రధాన కార్యదర్శిగా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేందర్, పట్టణ కమిటీ అధ్యక్షులుగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా పురం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎన్నుకున్న వారు అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ పేకాట రాయుళ్ళు

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని తల్వేద గ్రామ శివారులో ఆదివారం టాస్క్ ఫోర్స్ పోలీసు బృందం పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. దొడ్డికింది సాయిరెడ్డి, బుద్ధన్నగారి లింగారెడ్డి, కొట్టాల లింగారెడ్డిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.15,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. జూదం ఆడటం చట్టరీత్యా నేరమని ఎవరైనా జూదమాడుతూ ఉంటే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని వెంటనే అటువంటి వారిపై చర్య తీసుకుంటామని, జూదమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా, చర్యలు తప్పవని ఎస్సై హరిబాబు హెచ్చరించారు.

సైన్సేమానవాళి అభివృద్ధికి మూలాధారం

- ఇందూరు బాలోత్సవ కమిటీ చీఫ్ పాట్రన్ డాక్టర్ జైనీ నెప్రూా

నవతెలంగాణ-కంఠేశ్వర్

సైన్సేమానవాళి అభివృద్ధికి మూలాధారమని ఇందూరు బాలోత్సవ కమిటీ చీఫ్ పాట్రన్ డాక్టర్ జైనీ నెప్రూా తెలిపారు. 'నేటి బాలలే రేపటి పౌరులు.. వారి గురించి ఆలోచించటం అంటేనే దేశ భవిష్యత్తు గురించి పట్టించుకోవటం అనే స్ఫూర్తితో ఇందూరు బాలోత్సవం పేరిట చదువుల పండుగని నవంబర్ 8,9 తేదీలలో మోపాల్‌లోని ప్రెసిడెన్సి స్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆదివారం నిజామాబాద్‌లోని రెడ్‌క్రాస్ సొసైటీ మీటింగ్ హాల్లో జరిగిన రిసెప్షన్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైన్సే మానవాళి అభివృద్ధికి మూలమని దానిని చిన్నప్పటి నుంచే బోధించడం జరగాలని ఆమె అన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన తెలంగాణ బాలోత్సవ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమయ్య మాట్లాడుతూ.. జీవితానికి చదువు చాలా ముఖ్యమేనని, కానీ పిల్లలు ఒత్తిడితో కష్టపడికాక ఇష్టపడి చదివే వాతావరణం రావాలన్నారు. వారి అభిరుచులను, శక్తులను, చైతన్యాన్ని, సృజనాత్మకతను ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలన్నారు. కుల, మత తారతమ్యాలకు అతీతంగా అంతా ఒకటనే భావన పెరగాలని తెలిపారు. చిన్నారులలో ఇటువంటి విశాల భావాలు పెరగటానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి, ఇందూరు బాలోత్సవం -పిల్లల జాతర తప్పక ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి నర్ర రామారావు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి వివిధ కమిటీలను ఎన్నుకున్నారు. ప్రెసిడెన్సీ స్కూల్ ప్రధాన ఆచార్యులు పవన్ కుమార్ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతున్న ఈ కార్యక్రమాన్ని తమ స్కూల్లో నిర్వహించటం ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. కోశాధికారి రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. ఇందూరు బాలోత్సవాన్ని విజయవంతం చేయడానికి విద్యారంగా ప్రముఖులు ప్రైవేటు ప్రభుత్వ స్కూలు బాధ్యులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్సా ఆంజనేయులు మాట్లాడుతూ తమ రెడ్‌క్రాస్ సొసైటీ బాలోత్సవం విజయవంతానికి కృషి చేస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్‌లోని విద్యార్థినీ విద్యార్థులను అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ యూనియన్ నాయకులు మదన్మోహన్, ఈవీఎల్ నారాయణ, బన్సీలాల్, రాధాకృష్ణ, మధుసూదన్‌రావు, వివిధ సబ్జెక్టుల ఎగ్జిక్యూటివ్ టీచర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బాలోత్సవ కమిటీ చీఫ్ పాట్రన్ డాక్టర్ జైనీ నెప్రూా

భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-రామారెడ్డి

భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య (లియాఫి) పాలకవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో సర్వసభ్య సమావేశం, పాలకవర్గ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలిండియా జనరల్ సెక్రెటరీ బి ఎస్ శ్రీనివాస్ చారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. జీవిత బీమాలో భవిష్యత్తులో వచ్చే మార్పులు, వాటికి అనుగుణంగా బీమా ఏజెంట్లు అవగాహన కలిగి ఉండాలని, ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి లియాఫీ అనునిత్యం కృషి చేస్తుందని అన్నారు. నూతన అధ్యక్షునిగా కదం నారాయణరావు, జనరల్ సెక్రెటరీగా ప్రదీప్ కుమార్ జైన్, కోశాధికారిగా ఆకుల ఉమాపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్ కిషోర్ చంద్, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు రామస్వామి, డివిజన్ నాయకులు సునీల్ కుమార్, మోహన్, బ్రాంచ్ మాజీ అధ్యక్షులు కొండ భైరయ్య, అంజన్ కుమార్, క్లియర్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఏజెంట్లు పాల్గొన్నారు.


ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలుపుతున్న పలువురు

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-ఎడపల్లి

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని బాపునగర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బర్మావత్ అనిత (36)కు ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న ఎడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం అనిత శవాన్ని బోధన్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమారులున్నారు.



ధరణి టౌన్‌షిప్‌లో మౌలిక వసతులు కల్పించాలి

- కొనుగోలుదారుల ఆందోళన

నవతెలంగాణ-కామారెడ్డి

ధరణి టౌన్‌షిప్‌లో మౌలిక వసతులు కల్పించాలని కొనుగోలుదారుల డిమాండ్ చేశారు. ఈ మేరకు ధరణి టౌన్‌షిప్ గేటు ఎదుట వారు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు కొనుగోలు దారులు మాట్లా డుతూ.. గత తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ధరణి టౌన్‌షిప్‌లో గల ప్లాట్లను, ఇండ్లను విక్రయించిందని, కానీ వసతులు కల్పించడం మరిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ధరణి టౌన్‌షిప్‌లో గల ప్లాట్‌లకు, ఇండ్లకు 2022 మార్చిలో ప్రభుత్వం వేలంపాట నిర్వహించి ఇండ్లను, ప్లాట్లను విక్రయించిందని తెలిపారు. ధరణి టౌన్షిప్‌లో ఉన్న 60 ఇండ్లు 289 ప్లాట్లను వేలంపాట నిర్వహించి విక్రయించిందని తెలిపారు. అయితే ఒక్కో ఇల్లు 32 లక్షలు పెట్టి ఇల్లు కొనుగోలు చేస్తే ఇప్పటివరకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదని తెలిపారు. ఇంటి మరమ్మతు కోసం మరో 15 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అప్పుల భారం పడిందని, ధరణి వెంచర్‌లో ఉండకుండా వేరే ప్రాంతంలో అద్దెకు ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలుకు ముందు డిసెంబర్ 2022లో పూర్తి మరమ్మతులు చేసి ఇస్తామని జిల్లా కలెక్టర్ ప్రకటించారని తెలిపారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో పూర్తిగా అడవిని తలపించే విధంగా ధరణి టౌన్షిప్ తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి ధరణి టౌన్షిప్‌లో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాట్లను, ఇండ్లను కొనుగోలు చేసిన యజమానులు తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న కొనుగోలు దారులు

ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ పేరుతో వసూళ్లు

- సర్టిఫికెట్ తీసుకోవాలంటున్న ఓ ఎన్జీవో సంస్థ
- గ్రామాల్లో దీనిపై ఏజెంట్ల ప్రచారం
- ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.1500 నుంచి 3000 వరకు వసూలు
- ఎలాంటి ఆదేశాలు లేవంటున్న సంబంధిత అధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్


చిన్న టీ వ్యాపారం నుంచి పెద్ద పెద్ద ఆహార వ్యాపారాలకు సంబంధించిన దుకాణాలకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నుంచి లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రారంభించే బిజినెస్ ఆహారానికి సంబంధించినది అయితే ఫుడ్ లైసెన్స్ తీసుకున్న తర్వాత వ్యాపారాన్ని ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ తెలియక ఫుడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం ప్రారంభిస్తే అధికారుల తనిఖీల సమయంలో నాణ్యత లోపించినా.. లైసెన్స్ లేకున్నా భారీ జరిమానా విధించి వ్యాపారాన్ని సీజ్ చేసే అధికారం ఫుడ్ లైసెన్స్ అధికారులకు ఉంటుంది. వ్యాపారస్తులు ముందు జాగ్రత్తగా ఫుడ్ లైసెన్స్ తీసుకొని వ్యాపారాన్ని ప్రారంభిస్తారు. అయితే ఇదిలా ఉండగా.. ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని ఓ ఎన్జీవో సంస్థకు చెందిన ఏజెంట్లు గ్రామాల్లో దీనిపై ప్రచారం చేస్తూ.. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.1500 నుంచి 3000 వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ సంబంధిత అధికారులు మాత్రం ట్రైనింగ్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఎలాంటి ఆదేశాలు లేవని అంటున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా చిన్నచిన్న టీ వ్యాపారస్తుల నుండి రెస్టారెంట్ల వరకు లైసెన్స్ తీసుకొని వ్యాపారం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని గ్రామాలలో ఓ ఎన్జీఓ సంస్థకు చెందిన ఏజెంట్లు వ్యాపారస్తుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించి ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ అందజేస్తామని సర్టిఫికెట్‌కు రూ.1500 చెల్లించాలని, పెద్ద ఆహార వ్యాపార సంస్థలకు రూ.3000 వరకు చెల్లించాలని ఏజెంట్లు ప్రచారం చేస్తున్నారు. ప్రచారం చేస్తున్న సమయంలో ఏజెంట్లు ఫుడ్ లైసెన్స్ కార్యాలయం నుండి అధికారులు పంపిస్తే వచ్చామని తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ సర్టిఫికెట్‌తో పాటు ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉండాలని ఫుడ్ లైసెన్స్ అధికారులు తగిన సమయంలో ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ లేకపోతే దుకాణాలను సీజ్ చేస్తారని తెలియజేయడంతో పూర్తి వివరాలు తెలియని కొందరు వ్యాపారస్తులు సర్టిఫికెట్ కొరకు వివరాలు నమోదు చేసుకుంటున్నారు.

ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్‌కు ఫుడ్ లైసెన్స్ సర్టిఫికెట్‌కు ఎలాంటి సంబంధం లేదని ఫుడ్ లైసెన్స్ అధికారులు తెలియజేస్తున్నారు. కానీ గ్రామాలలో ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ జారీ చేసే ఏజెంట్లు మాత్రం ఫుడ్ లైసెన్స్ అధికారుల కార్యాలయం నుండి వచ్చామని భయపెడుతూ లైసెన్సులు తీసుకోవాలని భయానికి గురిచేస్తున్నారు.

కొద్ది రోజుల క్రితం ఓ ఎన్జీఓ సంస్థ కేంద్ర ప్రభుత్వం నుండి ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ జారీ చేసే విషయంలో ఒప్పందం కుదుర్చుకొని కామారెడ్డి జిల్లాలో ఫుడ్ లైసెన్స్ అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు తెలియజేశారు. ఎన్జీవో సంస్థ జిల్లా వ్యాప్తంగా ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్లను ఫుడ్ లైసెన్స్ తీసుకున్న వారికి అందజేస్తామని తెలియజేయడంతో ఫుడ్ లైసెన్స్ అధికారులు రాష్ట్ర కమిషనర్ శాఖ నుండి ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ తీసుకోవాలని తమకు ఎలాంటి ఆదేశాలు లేవని ఎన్జీవో సంస్థకు తెలియజేశారు. సదరు ఎన్జీవో సంస్థ జిల్లావ్యాప్తంగా తమ ఏజెంట్లు ఫుడ్ లైసెన్స్ ఉన్న వారి వద్దకు వెళ్లి ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ల గురించి వివరిస్తామని తీసుకుంటామని తెలియజేసినా.. వారికి మాత్రమే జిల్లా కేంద్రంలో ట్రైనింగ్ ఏర్పాటు చేసి డబ్బులు తీసుకొని ట్రైనింగ్ సర్టిఫికెట్ అందజేస్తామని ఫుడ్ లైసెన్స్ అధికారులకు తెలియజేశారు. ఫుడ్ లైసెన్స్ అధికారులు ఎన్జీవో సంస్థతో ఫుడ్ లైసెన్స్ అధికారుల పేరు ఎక్కడ వాడకుండా ఇష్టం ఉన్నవారికి మాత్రమే ట్రైనింగ్ సర్టిఫికెట్ ఇవ్వాలని, ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని రాష్ట్ర కమిషనర్ శాఖ నుండి ఎలాంటి ఆదేశాలు లేవని వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి ఫుడ్ ఇన్స్పెక్టర్ పేరు, కార్యాలయం, అధికారుల పేర్లు ఎక్కడ కూడా వాడకుండా ట్రైనింగ్ సర్టిఫికెట్ తీసుకోవాలనుకునే వారికి ఇష్టం ఉంటేనే ఇవ్వాలని వ్యాపారస్తులపై ఎలాంటి ఒత్తిడి చేయవద్దని ఎన్జీవో సంస్థకు ఆదేశించారు. అయినప్పటికీ సదరు ఎన్జీవో సంస్థ ఏజెంట్లు గ్రామాలలో ఆహార వ్యాపార సంస్థల వద్దకు తిరుగుతూ ఫుడ్ ఇన్స్పెక్టర్ పేర్లు, కార్యాలయం పేరు, ఫుడ్ లైసెన్స్ కార్యాలయం నుండి వచ్చామని చెప్పి వ్యాపార సంస్థల పేర్లు నమోదు చేసుకుని కామారెడ్డిలో ట్రైనింగ్ ఇస్తామని చెప్పి ట్రైనింగ్ అయిపోయిన తర్వాత సర్టిఫికెట్ తీసుకొని 1500 నుండి 3000 రూపాయల వరకు డబ్బులు చెల్లించాలని వ్యాపార సంస్థలకు ప్రచారం చేస్తున్నారు.

ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ తీసుకోవాలని ప్రస్తుతం తప్పనిసరి లేదు. ఎన్జీవో సంస్థ ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని గ్రామాలలో అధికారుల పేర్లు చెప్పి భయాందోళనకు గురిచేస్తున్నారు. ఏమీ తెలియని అమాయక ప్రజలు ఫుడ్ ఇన్స్పెక్టర్ పేర్లు చెప్పగానే వివరాలు తెలియజేస్తూ వారి ఆధార్ కార్డులను, వ్యాపార వివరాలను ఏజెంట్లకు తెలియజేస్తున్నారు. ఎన్జీవో సంస్థ అధికారుల పేర్లు చెప్పి విచ్చలవిడిగా ప్రచారం చేస్తుంటే ఫుడ్ లైసెన్స్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, ఎన్జీవో సంస్థపై చర్యలు తీసుకోకపోవడం ఏంటని వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు స్పందించి అధికారుల పేర్లు చెప్పి భయానికి గురిచేస్తూ ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ తీసుకోవాలని తెలియజేస్తున్న ఏజెంట్లపై, ఎన్జీవో సంస్థలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆహార వ్యాపార సంస్థలు కోరుతున్నారు. సదరు ఎన్జీవో సంస్థ జిల్లా కోఆర్డినేటర్‌కు సమాచారం కొరకు ఫోన్ చేయగా ఎలాంటి స్పందన లేదు.



ఎన్జీవో సంస్థ ప్రచారం ఫ్లాంప్లేట్

ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ తప్పనిసరి కాదు

ఫుడ్ లైసెన్స్‌తో పాటు ఫుడ్ ట్రైనింగ్ సర్టిఫికెట్ తప్పనిసరి కాదు. రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ కార్యాలయం నుంచి ఎన్జీవో సంస్థ ద్వారా తీసుకోవాలని ఎలాంటి ఆదేశాలు రాలేదు. వ్యాపారస్తులు ఇష్టముంటేనే తీసుకోవాలి. అధికారుల పేర్లు చెప్పి ఎవరైనా భయపెడితే ఫుడ్ లైసెన్స్ అధికారులకు సమాచారం అందించాలి.

- ఇంచార్జ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శిరీష

వరిలో చీడ పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్

వరి చీడపురుగు నివారణకు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ తెలిపారు. ఆదివారం నిజామాబాద్ పట్టణంలోని నాందేవ్‌వాడలో మల్లు స్వరాజ్యం భవన్‌లో తెలంగాణ రైతు సంఘం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తుందని, అయినా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని చెప్పి పూర్తిస్థాయిలో చేయలేదని తెలిపారు. రైతు రుణమాఫీ కానీ రైతులు బ్యాంకుల చుట్టూ సొసైటీల చుట్టూ తిరుగుతున్నారని రుణమాఫీ రెండు లక్షలు రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు. వెంటనే రెండు లక్షలు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. సన్న, దొడ్డు రకాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని, కేవలం సన్న వాటికి మాత్రమే ఇస్తామని చెప్పడం సరైంది కాదని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధరప్ప, జిల్లా కమిటీ సభ్యులు గోగుల చిన్న సాయిలు, న్యావనంది ముత్తన్న, భాస్కర్ రావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పల్లపు వెంకటేష్

నవతెలంగాణ 2

నిజామాబాద్

సోమవారం | సెప్టెంబర్ 23, 2024 | www.navatelangana.com

పెద్ద బజారులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని పెద్ద బజార్ ప్రాంతంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ఎన్నికల సర్వేను పక్కాగా నిర్వహిస్తున్నారా.. లేదా అనే విషయాన్ని వెళ్లి ఇంటింటికి అడుగుతూ తెలుసుకున్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సిబ్బంది సరిగా రెస్పాండ్ కాకపోతే తనకు తెలియజేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఎలక్షన్ ప్రక్రియలో ప్రతి సమాచారం తమ సిబ్బందికి తెలియజేయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు

నవతెలంగాణ-మోపాల్

కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కిరణ్ రావు తదితర నాయకులు ఇటీవల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించిన ముప్పగంగారెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ రావు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రతిఫలం ఉంటుందని అందుకు ముప్ప గంగారెడ్డి ఉదాహరణ అనీ అన్నారు. గత ప్రభుత్వంలో బీఆంఎస్ పార్టీని ఎదిరిస్తూ మండలానికి పెద్ద దిక్కుగా ఉన్న నాయకుడే ముప్పగంగ రెడ్డి అని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన ప్రతి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సన్మానించిన మండల అధ్యక్షులు

గ్రామదేవతల పండుగ

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తానాకుర్థి, మంచిప్ప గ్రామాల్లో ఆదివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పాడి పంటలు అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన బీరెల్లి ఎర్రన్న ఆదివారం అనారోగ్యంతో మృతిచెందడంతో, విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా అంత్యక్రియల కోసం 5 వేల రూపాయలను అందజేశారు. కార్యకర్తలు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి డబ్బులను ఆదివారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జింక అనిల్, అశోక్, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పుస్తకాలయం వ్యవస్థాపకుడు మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో ఆదర్శ పుస్తకాలయాన్ని ఏర్పాటు చేసిన వంగ నరసింహం(85) అనారోగ్యంతో శనివారం మరణించారు. ఆయన ఆర్పీ రోడ్డులో ఏర్పాటు చేసిన పుస్తకాలయంలో అన్నిరకాల బుక్స్ అందుబాటులో ఉండేవి. నిజామాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల పుస్తక పఠన ప్రియులకు ఆయన సుపరిచితులు. నరసింహం మృతి పట్ల బుక్ స్టాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు.



నరసింహం(ఫైల్)

నేటి నుండి ధర్మపురి శ్రీనివాస్ స్మారక జిల్లా స్థాయి పోటీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఆధ్వర్యంలో నేటి నుంచి ఐదు రోజులపాటు ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్టు నిజామాబాద్ ఫస్ట్ మేయర్ నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ అధ్యక్షులు ధర్మపురి సంజయ్ నేతృత్వంలో ఈ క్రీడా పోటీలు స్థానిక కలెక్టర్ (ఓల్డ్) మైదానంలో జరగనున్నాయని నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ తరపున సాయిలు ఆదివారం తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాట్లను పాత కలెక్టరేట్ మైదానంలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 150 పాఠశాల /జూనియర్ కళాశాలలకు చెందిన సుమారు 4000 పైగా బాల బాలికలు పోటీ పడనున్నారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, బాస్కెట్ బాల్‌ల్లో పోటీలు ఉంటాయి. మొదటి రెండు స్థానాల్లో గెలుపొందిన వారికి నగదు ప్రోత్సాహంతో పాటు వ్యక్తిగత బహుమతులు ఇవ్వనున్నట్టు తెలిపారు. క్రీడాకారులందరికి ప్రతి రోజు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మాజీ మంత్రి డి. శ్రీనివాస్ జయంతిని పురస్కరించుకొని ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 27న డి. శ్రీనివాస్ జయంతి రోజు, సాయంత్రం ముగింపు ఉత్సవాలు ఉంటాయి అని తెలియజేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు మార్చ్ పాస్ట్ తో క్రీడాపోటీలు మొదలవుతాయని తెలిపారు. మొదటి రోజు వాలీబాల్ పోటీలు జరుగుతాయని, క్రీడాకారులు ఉదయం 9 గంటలకు కలెక్టర్ (ఓల్డ్) మైదానంలో హాజరుకావాలని తెలిపారు.



పరిశీలిస్తున్న ధర్మపురి సంజయ్

కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

- చైర్మన్‌గా పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్‌గా సుంకెట బుచ్చన్న

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు పాలకవర్గాన్ని ప్రకటిస్తూ ఏపీసి కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్‌గా స్థానిక సుంకేట బుచ్చన్న తోపాటు మరో 16 మంది పాలకవర్గ సభ్యులతో కూడిన జాబితాను ప్రకటించారు. పాలకవర్గ సభ్యులుగా జైడి మధులత, రిక్క ముత్తెన్న, నర్సాపురం జీవన్, క్రిష్టి చిన్న బాబన్న, బాణావత్ రాములు, రొక్కం సంపత్, లక్మ రంజిత్, కోరేపల్లి లింగారెడ్డి, బూత్ పురం మహిపాల్, అబ్దుల్ నవీద్, జవాజి శ్రీనివాస్, జొన్నల నడిపి భూమయ్య లతోపాటు భీంగల్ మండలం ముచ్కూర్ సింగిల్ విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, భీంగల్ ఏడిఏ, కమ్మర్‌పల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో సభ్యులుగా ఉంటారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



సుంకెట బుచ్చన్న

మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌కు సన్మానం



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కమ్మంట్‌పల్లి

కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్నను ఘనంగా సన్మానించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో చైర్మన్ పాలెపు నరసయ్య వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, డైరెక్టర్ జైడి మధులత శ్రీనివాస్‌ను అభినందించి, రైతు కండువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సుంకేట రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పదవులు వెతుక్కుంటూ వస్తాయన్నారు. కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌గా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించడం పట్ల బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల బుచ్చి మల్లయ్య, ఉట్నూరి ప్రదీప్, దూలూరి కిషన్ గౌడ్, సింగిరెడ్డి శేఖర్, పాలేపు చిన్న గంగారం, మారయ్య, నాగాపూర్ అశోక్, అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా ఆక్రమణలు

- హైడ్రా తరహా అమలయ్యేనా?

నవతెలంగాణ-ఆర్మూర్

విపత్తు నిర్వహణ, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ సంస్థ (హైడ్రా)కు పూర్తిస్థాయి స్వేచ్ఛ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని విద్యావేత్తలు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో విస్తృత చర్చ జరుగుతుంది. ఇదే తరహా జిల్లా కేంద్రాలతో పాటు మున్సిపల్, గ్రామ స్థాయిలలో పటిష్టంగా అమలు చేయాలని విద్యావేత్తలు, ప్రజలు కోరుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. జిల్లా కేంద్రంలోనూ..

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం ఉండేది. ఇందులో మున్సిపల్, నీటి పారుదల, అగ్నిమాపక ,రెవెన్యూ శాఖల ఉద్యోగులతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్స్, వెంచర్లు నిర్మాణాల్లోనిబంధనల ఉల్లంఘన లో ఫిర్యాదులు వస్తే వాటిని ఈ కమిటీకి అప్పగించేవారు. క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరిపి అక్రమాలు జరిగినట్టు తెలిస్తే చర్యలు తీసుకునేవారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరకు ఈ యొక్క ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం పని చేయగా ఎన్నికల సందర్భంగా అధికారుల బదిలీలతో నిర్వీర్యమైపోయింది. కమిషనర్ మకరందు ఆధ్వర్యంలో తహసిల్దారులు, మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, నీటి పారుదల ఇంజనీర్ల బృందంతో భాగస్వాములను చేసి అక్రమాలపై నివేదికలను సిద్ధం చేసుకున్నారు.

రెండు నియోజకవర్గాల్లోనూ...

బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గంలోని భీంగల్ చెరువుల అక్రమాలపై శిఖం అక్రమాలను గుర్తించి మార్కింగ్ చేసి నివేదికను ఉన్నత అధికారులకు పంపించారు. పట్టణ మున్సిపల్‌లో విలీనమైన పెర్కిట్, కోటార్మూర్, మామిడిపల్లిలో నిజం సాగర్ కాలువ ఇరువైపులా పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టారు. కొన్ని సంవత్సరాల క్రితం అనేక గ్రామాలకు నిజాం ప్రాజెక్టు నీటిని అందించిన మైనర్ కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి. మున్సిపల్ అధికారులు ఇష్టానుసారంగా ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, నీటిపారుదల శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు, ప్రభుత్వ భూములను పలుకుబడి ఉన్న నాయకులు ఆక్రమించుకుంటున్న ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



కనుమరుగైన నిజాం సాగర్ కాలువ...

నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీటిని ఆర్మూర్ ప్రాంతానికి అందించే 82/2 సబ్ డిస్ట్రిబూటరీ కెనాల్ కనుమరుగైపోయింది. పట్టణ శివారు నుండి వేల్పూర్ మండలంలోని లక్కోరా మీదుగా గోవింద్ పేట్ వైపునకు వెళుతుంది. ఈ యొక్క కెనాల్ నుంచి పట్టణ శివారులోని రాజారాం నగర్ కాలనీ సమీపంలో 82/2/1 మైనర్ కెనాల్ బయలుదేరి 63వ నెంబరు జాతీయ రహదారి క్రాస్ వరకు ఉంది. ఈకాలువ నుంచి మరో పిల్ల కాలువ ద్వారా వచ్చిన సాగునీరు మున్సిపల్‌లో విలీనమైన పెర్కిట్ ఊర చెరువు, కోటార్మూర్‌లోని పెద్ద చెరువు కుంటలను నింపేది. ఈ మైనర్ కాలువ డిస్ట్రిబ్యూటరీ నుంచి 70 ఫీట్ల వెడల్పుతో 3. 9 కిలోమీటర్ల పొడవునా ఉండేది. ఆ తర్వాత నిజాంసాగర్ ప్రాజెక్టు చివరి ఆయకట్టు ప్రాంతమైన ఆర్మూర్‌కు సాగునీటి సరఫరా నిలిపివేశారు. పట్టణంలోని జర్నలిస్టు కాలనీ సమీపంలోని 82 /2 సబ్ డిస్ట్రిబూటరీ పైన తూమును నిర్మించి పిల్ల కాలువలను ఏర్పాటు చేశారు. ఇది పెర్కిట్ ఊర చెరువుకు నీరందించేది. ఈ కాలువ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ మీదుగా వెళ్లి పెర్కిట్ చెరువులో కలుస్తుంది .

నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి అడపాదడపగా వచ్చిన నీటిని ఈ పిల్ల కాలువ ద్వారా పెర్కిట్ చెరువుకు అందించడంతో మైనర్ కాలువ వృధాగా మారింది. దీంతో రాజారాం నగర్ కాలనీ నుంచి పెర్కిట్ వరకు గల కాలువ పక్కన ఉన్నవారు కాలువను మూసివేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. మామిడిపల్లి శివారులోని కాలువ నుంచి 63వ నెంబరు జాతీయ రహదారి వరకు ఈ అక్రమణలు ఉండగా, పెర్కిట్ కుక్కల గుట్ట సమీపంలో, బైపాస్ రోడ్డు సమీపంలో కాలువ ఆక్రమించుకొని కమర్షియల్ బిల్డింగులు చేపట్టడం వివాదాస్పదంగా మారింది.

అక్రమ నిర్మాణాలు కట్టడి జరగకుంటే...

అక్రమ నిర్మాణాల కట్టడి జరగకుంటే రానున్న రోజుల్లో వరద ముంపునకు అవకాశం ఉందని అధికారులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కోట్ల రూపాయల విలువైన నిజాంసాగర్ కాలువ స్థలం కబ్జాలకు గురికాగా హైడ్రా తరహా అక్రమాలపై కొరడా ఝులిపించాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేదలకు అండగా...

జిల్లా కలెక్టర్గా పనిచేసిన రామాంజనేయులు కాలువ స్థలంలో పేదల ఇల్లా నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో న్యూ డెమోక్రసీ, సిపిఎం నాయకులు నిరుపేదలతో కాలువలపై గుడిసెలను వేయించారు. ఎన్నో సంవత్సరాల నుండి అద్దె ఇళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సిపిఎం పార్టీ అండగా నిలిచి పట్టణ శివారులోని జిరాయితినగర్ దాటిన తర్వాత సుందరయ్య కాలనీ నామకరణం చేసి తాత్కాలిక గుడిసెలు వేసి కొందరు జీవిస్తున్నారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అన్ని శాఖల అధికారులు కబ్జాలు చేస్తున్న అక్రమార్కులపై కొరడా నిలిపించాలని ప్రజలు కోరుతున్నారు.

బాపూజీ వచనాలయం అభివృద్ధికి కృషి చేస్తున్నాం

- దాతలు ముందుకు రావాలి
- బాపూజీ వచనాలయం అధ్యక్షులు భక్తవత్సలం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న బాపూజీ వచనాలయం అభివృద్ధికి, నిర్మాణానికి కృషి చేస్తున్నామని దాతలు ముందుకు వచ్చి కృషి చేయాలని బాపూజీ వచనాలయం అధ్యక్షులు భక్తవత్సలం కోరారు. ఆదివారం బాపూజీ వచనాలయం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ వచనాలయం అధ్యక్షులు భక్తవత్సలం మాట్లాడుతూ.. బాబూజీ వచనాలయం స్థాపనకు, అభివృద్ధికి తీవ్రంగా కృషిచేసిన అప్పటి మున్సిపల్ చైర్‌పర్సన్ నల్ల రుక్మరెడ్డి, వారికి సహకరించిన అప్పటి పెద్దలను స్మరించుకోవడం గుర్తు చేసుకోవడం భావ్యంగా ఉంటుందన్నారు. నల్ల రుక్మారెడ్డి వచనాలయమునకు తుది వరకు చేసిన సేవలను ఎప్పుడూ మరువలేమన్నారు. బాపూజీ వచనాలయంలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, ఉర్దూ భాషల్లో 32 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఐదు భాషలకు చెందిన దిన వార మాస పత్రికలతో పాటు ఆధ్యాత్మిక పుస్తకాలను నవలలను తెప్పిస్తున్నామన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలను కొనుగోలు చేస్తూ అందుబాటులో ఉంచుతున్నామన్నారు. అవసరమైనప్పుడు విద్యార్థుల కొరకు కావలసిన పుస్తకాలను స్థానికంగా ఆన్లైన్ ద్వారా తెప్పిస్తున్నామన్నారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే జనరల్ నాలెడ్జ్ సంబంధించిన పలు వార మాస పత్రికలను కొనుగోలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల వినతి మేరకు వైఫైని అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. అవసరమైన సందర్భంలో చదువుకొనడానికి ఒక గంట ముందు ఉదయం ఎనిమిది గంటలకు స్టూడెంట్స్ రీడింగ్ హాల్స్‌ను తెరిపిస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరా ఆటంకమైతే ఇబ్బందులు రాకుండా ఇన్వెటర్లను ఏర్పాటు చేశామన్నారు. వేసవి తాపం తట్టుకునే విధంగా విద్యార్థులకు రీడింగ్ హాల్ లోనే ఎయిర్ కూలర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి రోజు 200 మంది వరకు విద్యార్థులు వచ్చి చదువుకుంటారని తెలిపారు. తాగడానికి ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. యూట్యూబ్ ద్వారా చదువుకొని ఎంబిబిఎస్ సీటు సంపాదించిన హారికకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గాంధీ జయంతి అక్టోబర్ 2న 2019లో వచనాలయంలో చదివి ఉద్యోగాలు పొందిన వారిలో ఆరోజు వచ్చిన వారికి 60 మందికి సన్మానం చేశామన్నారు. టాయిలెట్స్‌ను పాత వాటిని తొలగించి అధునాతనంగా ఉండేటట్లు కట్టించామని తెలిపారు. వచనాలయం సిబ్బందికి నాలుగు సంవత్సరాల కాలంలో వేతనాలను దాదాపు 45 శాతం పెంచామని చెప్పారు. వచనాలయంలో అకౌంట్స్ మాన్యువల్‌గా ఉండేవని ప్రస్తుతం కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా నియమించామన్నారు. వచనాలయంలో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేయించి సిబ్బంది పనితీరును గమనిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా పర్యవేక్షణ జరుగుతుందన్నారు.

గత ఎన్నికలలో పాల్గొనని వచనాలయ జీవితకాల సభ్యత్వం పొందినవారు మాసవారి చందా సభ్యుల సంఖ్య భారీగా పెరిగిందని అందువలన కార్యనిర్వాకుల ఈసీ సమావేశంలో తీర్మానించిన విధంగా ఒక ఉపాధ్యక్ష పదవిని ఒక జాయింట్ సెక్రెటరీని ముగ్గురు ఈసీ మెంబర్లను పెంచుకోవాలని తీర్మానించినట్లు తెలిపారు. మొత్తం సంఖ్య 18 గా ఉంటుందని ఎన్నికలు బైలా ప్రకారంగా ఉంటాయని అన్నారు.

కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు ప్రకాష్, జాయింట్ సెక్రెటరీ హనుమంతరావు, కోశాధికారి గంగాధర్ రావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు లక్ష్మీనారాయణ, అశోక్, మహిపాల్ రెడ్డి, మీసాల సుధాకర్, ప్రతాప్, లక్ష్మారెడ్డి, నరేందర్, కో ఆప్షన్ మెంబర్ బంటు రాజేశ్వర్, దయానంద్ గుప్తా, బేజ్జం అశోక్, బాబుజి వచనాలయం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాపూజీ వచనాలయం అధ్యక్షులు భక్తవత్సలం

క్షత్రియ పాఠశాలలో ముగిసిన క్రీడోత్సవాలు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామ శివారులోని క్షత్రియ పాఠశాలలో మూడు రోజులుగా కొనసాగుతున్న పట్టణ పాఠశాలల క్రీడాపోటీలు శనివారం సాయంత్రం అట్టహాసంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవి కుమార్ మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని, చదువును అశ్రద్ధ చేయకుండా కష్టపడి ఈ స్థాయికి వచ్చానని, స్నేహితులతో జ్ఞానానికి సంబంధించిన గ్రూప్ డిస్కషన్ చేయాలని, మొబైలు ఫోన్స్‌కి దూరంగా ఉండాలని సూచించారు.

క్షత్రియ విద్యా సంస్థల కోశాధికారి అల్జాపూర్ దేవెందర్ మాట్లాడుతూ.. భారత దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని, క్రీడల్లో మాత్రం వెనుకబడి ఉందని, విద్యార్థులు ఇప్పటినుండే క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తూ మన దేశాన్ని ఆటల్లో కూడా అగ్రగామిగా ఉండేలా చేసే బాధ్యత పిల్లలదే అని గుర్తు చేశారు. మండల విద్యాధికారి రాజ గంగారాం మాట్లాడుతూ ఆరు రోజుల పాటు జరిగిన ఈ క్రీడోత్సవాలకు విశాలమైన క్రీడాప్రాంగాణాన్ని ఇచ్చిన క్షత్రియ విద్యాసంస్థల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. తమకు అన్నిరకాలుగా సహకరించిన క్షత్రియ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని, పి.ఇ.టి లు బ్రిజేష్, సాయిలు , సాయినాథ్ , సారిక, ప్రసజ్ఞ , సతీష్, శ్రీధర్లను శాలువాలతో సత్కరించారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా కృషి చేస్తే విజయం వరిస్తుందని అన్నారు. వ్యాఖ్యాతగా నిర్వర్తించిన నాగరాజు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో క్రీడల కన్వీనర్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపి, బ్రిజేష్, ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనపరిచిన సెయింట్ పాల్ హై స్కూల్ విద్యార్థులు...

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి సెయింట్ పాల్ హై స్కూల్ విద్యార్థులు పలు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపరచినట్టు ప్రిన్సిపాల్ బి.కేథరిన్ పాల్, బబ్లు ఆదివారం తెలిపారు. సబ్ జూనియర్ కబడ్డీలో రెండవ స్థానం, లాంగ్ జంప్లో మూడవ స్థానం, మార్చ్ ఫస్ట్ లో కన్సిలేషన్ ప్రైజులు అందుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్, అనిల్ నిర్విరామ కృషి చేసినట్టు తెలిపారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎస్‌హెచ్‌వో

ఉప్లూర్‌లో వికసించిన బ్రహ్మ కమలం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలం లోని ఉప్లూర్ గ్రామానికి చెందిన జిందం గంగాధర్ ఇంట్లో బ్రహ్మ కమలం పుష్పం వికసించింది. సంవత్సరానికి ఒకసారి మాత్రమే పూసే ఈ బ్రహ్మ కమలం పుష్పం శనివారం రాత్రి వికసించడంతో గంగాధర్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. సాధారణంగా అన్ని పుష్పాలు చెట్టు కాండం నుండి పూస్తే బ్రహ్మ కమలం పుష్పం మాత్రం ఆకుల నుండి ఉద్భవిస్తుంది. రాత్రిపూట వికసించి, ఉదయం పూట బ్రహ్మ కమలం వాడిపోతుంది. సన్ ఫ్లవర్ జాతికి చెందిన మొక్కైన బ్రహ్మ కమలం, హిమాలయ పర్వతాలు, ఉత్తర బర్మా, నేపాల్, టిబెట్, దక్షిణ చైనా దేశాల్లో కనబడుతుంది. బ్రహ్మ కమలం మన దేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్ర పుష్పం. ఈ మొక్కను కింగ్ ఆఫ్ హిమాలయన్ ఫ్లవర్ అంటారు. ఈ మొక్కపై ఆకులే పువ్వులుగా రూపాంతరం చెందుతాయి. ఆయుర్వేదం ప్రకారంఈ మొక్కను కాళ్లు, చేతివేళ్ల పక్షవతానికి, మెదడు సంబంధ వ్యాధులకు వాడతారు. ప్రాంతాలను బట్టి బ్రహ్మ కమలం ఆకులు, వేర్లు, విత్తనాలను పలు రకాల సమస్యలకు దివ్య ఔషధంగా ఉపయోగిస్తారు.



వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

- చైర్మన్‌గా కొత్తింటి ముత్యంరెడ్డి, వైస్ చైర్మన్‌గా గడ్డం నర్సారెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు పాలకవర్గాన్ని నియమిస్తూ ఏపీసి కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కొత్తింటి ముత్యం రెడ్డి, వైస్ చైర్మన్‌గా గడ్డం నర్సారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు మరో 16 మంది పాలకవర్గ సభ్యులతో కూడిన జాబితాను ప్రకటించారు. పాలకవర్గ సభ్యులుగా మలావత్ మహిపాల్, పబ్బ రాజేష్, జైడి రవి కుమార్, ఏనుగు సాయా రెడ్డి, ఇంబారి చిన్న నరసయ్య, క్యాతం కిషన్ గౌడ్, ఇమ్రాన్ ఖాన్, గౌరయ్ నరేందర్, ఆకుల సౌజన్య, వెల్మల గంగాధర్,జొన్నల భూపాల్, జావాజీ భూమయ్య, ముప్కాల్ మండలం వేంపల్లి సింగిల్ విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, భీంగల్ ఏడిఏ, పడిగెల్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో సభ్యులుగా ఉంటారని ఏపీసీ కార్యదర్శి రఘునందన్ రావు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



బ్యాడ్మింటన్ జిల్లా సెలక్షన్ ట్రయల్స్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎస్జీఎఫ్ నిజామాబాద్-కమ్బైన్డ్ జిల్లా సెలక్షన్ ట్రయల్స్ కామారెడ్డి, నిజామాబాద్ అండర్-17 బ్యాడ్మింటన్‌లో అబ్బాయిలు, అమ్మాయిలకు ఈనెల 24న ఉదయం 09 గంటలకు కామారెడ్డి లోని ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర, భవాని రోడ్‌లో బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తారు. అండర్ -17 కేటగిరి లో 01-01-2008 తరువాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. వారు ఒరిజినల్ బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకురావాలని ఎస్జీఎఫ్ సెక్రటరీ పిడి ఎం.నాగమణి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరింత సమాచారం కొసం 9440926006, 9347216426 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | సెప్టెంబర్ 23, 2024 | www.navatelangana.com

మహిళకు ఉపాధి కల్పించిన లయన్స్ క్లబ్


మహిళకు కుట్టు మిషన్‌ను అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌కు చెందిన నిరుపేద మహిళకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో రూ.7000 విలువ గల కుట్టు మిషన్‌ను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. కుటుంబ పోషణకు అందించిన కుట్టు మిషన్‌ను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ గణపతిరెడ్డి, ట్రెజరర్ శ్రీకాంత్, జోన్ చైర్మన్ పాండురంగారావు, సత్యం, చక్రవర్తి, నాయని కృష్ణ, ప్రసాద్, వర్ని క్లబ్ అధ్యక్షుడు ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై కాలం చెల్లిన వాహనాలు


పొగ వెదజల్లుతూ వెళ్తున్న ద్విచక్ర వాహనం

నవతెలంగాణ-బోధన్

కాలం చెల్లిన వాహనాలను నిషేధించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చిన కొంతమంది యథేచ్ఛగా కాలం చెల్లిన పాత వాహనాలపై దర్జాగా తిరుగుతూ కాలుష్యానికి కారకులవుతున్నారు. 15 సంవత్సరాలకు పైబడిన వాహనాలను తప్పనిసరిగా నిషేదించాలని ప్రభుత్వం హెచ్చరించినా.. క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలు కావడం లేదు. దాంతో పాత ద్విచక్ర వాహనాలు రోడ్లపై జోరుగా పొగ వదులుతూ వెళ్తున్నాయి. ఈ వాహనాల వలన ఇతర వాహన దారులు ఇబ్బందులు పడవలసి వస్తుంది. కావున సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి రోడ్లపై తిరిగే కాలం చెల్లిన వాహనాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

అన్నదాతలను కాపాడుకోవడం సమాజ బాధ్యత

- ప్రముఖ కవి కీర్తి పురస్కార గ్రహీత సూరారం శంకర్

నవతెలంగాణ-కామారెడ్డి

మట్టి మనుషులైన అన్నదాతలను కాపాడుకోవడం వారికి తగిన సౌకర్యాలను కల్పించడం సమాజ బాధ్యత అని.. పల్లెల్లోని శ్రమజీవన సౌందర్యాన్ని తెలంగాణ రైతు కాపాడుతున్నాడని, రైతే తెలంగాణకు అంబాసిడర్ అని, శ్రామికుల రైతుల జీవాత్మనే ఈ నేలకు పునాది అని ప్రముఖ గజల్ కవి, కీర్తి పురస్కార గ్రహీత సూరారం శంకర్ అన్నారు. ఆదివారం కామారెడ్డిలోని సీనియర్ సిటిజన్ ఫోరంలో తెలంగాణ రచయితల వేదిక జిల్లా ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత, యోగ మాస్టర్ కాసర్ల రామచంద్రం రచించిన పరిశోధక గ్రంథం తెలంగాణ రైతు గ్రామీణ జీవితం అనే పుస్తకాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం సూరారం శంకర్ మాట్లాడుతూ తెలంగాణలోని రైతుల జీవితం ఆయా వృత్తుల ప్రాధాన్యత వ్యవసాయ పద్ధతులు సేద్యానికి అవసరమైన పనిముట్లు, నీటి పారుదల వసతులు, రైతు అనుభవించే వివిధ రకాల కష్టాలు, నష్టాలను రైతుకు చేయాల్సిన సేవలను, ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలను రచయిత కాసర్ల రామచంద్రం రాసిన తెలంగాణ రైతు గ్రామీణ జీవితం పుస్తకంలో ఉన్నాయన్నారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన టీఎస్ పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ మాట్లాడుతూ రక్తాన్ని చెమటగా చేసి తన శక్తినంత ధారపోసే రైతు భూమాతను నమ్ముకుని బతుకుతూ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రక్షించే వారధిగా రైతు జీవితము వ్యవసాయం చుట్టూ అల్లుకొని ఉండి మన వారసత్వాన్ని కాపాడుకుంటూ వస్తున్నాడని రైతు కష్టానికి విలువ కట్టలేమని అన్నారు. మరో విశిష్ట అతిథి గ్రంథాలయ మాజీ చైర్మన్ పున్నా రాజేశ్వర్ మాట్లాడుతూ కవిగా, రచయితగా కాసర్ల రామచంద్రం అటు సమాజానికి సాహిత్యాన్ని అందిస్తూ, యోగా గురువుగా సమాజానికి ఆరోగ్యాన్ని పంచుతున్నాడని తెలిపారు. కామారెడ్డిలో సాహిత్య పరిమళాలు గుబాళిస్తున్నాయని, సాహిత్య సృజన చాలా గొప్పగా జరుగుతున్నదని సాహితీవేత్తలను అభినందిస్తున్నామని వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామన్నారు. తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ తెలంగాణ రైతు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు, రైతులు చేస్తున్న కృషి, వారు వాడే పరికరాలు, పడే ఇబ్బందులు జీవన వ్యవహారం పూర్తిగా ఈ పుస్తకంలో ఉన్నదని అన్నారు. ప్రముఖ వ్యాఖ్యాత అంబీర్ మనోహర్రావు మాట్లాడుతూ కాసర్ల రామచంద్రం ఇదివరకు ఎన్నో పుస్తకాలను రాసి ఘన కీర్తిని పొందారన్నారు. ఈ పుస్తకంలో రైతులు తెలంగాణ గ్రామీణ సమాజం అనుబంధాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, పల్లెల్లోని అనుబంధాలు ప్రేమలు కనిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత కాసర్ల రామచంద్రంను తెరవే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పబ్బ విజయశ్రీ వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాఖ్యాత అంబీర్ మనోహర్ రావు, తెరవే ఉపాధ్యక్షులు ఎనిశెట్టి గంగా ప్రసాద్, మంద పీతాంబర్, ప్రముఖ వ్యాఖ్యాత పబ్బ విజయశ్రీ, తెరవే ఉపాధ్యక్షులు నాగభూషణం,

తెరవే ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్ రాజ్, నవీన్‌రెడ్డి, కొడి రవీందర్,

వైద్య శేషారావు, ప్రభాకర్, కిషన్, లింగం, పూర్ణచంద్రరావు, తిరుపతిరావు, నారాయణరావు, పీవీ నరసింహం, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పలువురు

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి

- సిపిఎం డిమాండ్
- రుద్రూర్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ


జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-వర్ని

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రుద్రూర్ మండలంలో పార్టీ మహాసభల సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పార్టీ కార్యదర్శి లక్ష్మణ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. పార్టీ ఇప్పటి వరకు చేపట్టిన ఉద్యమాలు, రాబోయే రోజు పార్టీ చేపట్టే కార్యాచరణపై సమీక్ష చర్చలు నిర్వహించారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో ప్రభుత్వం నిర్మించిన రెండు పడుకల ఇండ్ల అసలైన అర్హులైన లబ్ధిదారులకు, ఇండ్లు లేని పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిబాబా, బీమయ్య, గంగాధర్, గంగారాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మదన్ మోహన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు


ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్మోహన్‌ను సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీభవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల ఎస్సీ కాలనీలో మౌర్య అంబేద్కర్ సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణపై, మండల కేంద్రంలో గల రోడ్డు వర్షానికి కొట్టుకపోయి గుంతలుగా ఏర్పడి అస్తవ్యస్తంగా మారడం వల్ల స్కూల్ పిల్లలు, రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే లింగంపల్లి గ్రామంలో గతంలో బీఆర్ఎస్ హయాంలో జూట్ ఫ్యాక్టరీ కొరకు ప్రజల దగ్గర నుంచి బలవంతంగా లాక్కున్న భూముల పట్ల తమకు న్యాయం జరగదేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని, వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూములు కోల్పోయిన కుటుంబాలకు తప్పకుండా న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే సదాశివనగర్ గ్రామంలో గల రోడ్డు నిర్మాణ పనులు కూడా వెంటనే చేపట్టే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, మాజీ ఎంపిటిసి బీరయ్య, ఎస్సీ విభాగం మండల జనరల్ సెక్రటరీ జగ్గబాలరాజు, కొరి అనిల్, కొరి శీను, కొర్రి బాలరాజు, కొర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం మండలంలోని మెంగారం, బోనాల్, అయ్యపల్లి, అయ్యపల్లి తండాల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ఆదేశాల మేరకు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర నారాగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నో హామీలిచ్చి నెరవేర్చిందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే పార్టీ బలపడుతుందన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట ప్రధాన కార్యదర్శి మైనార్టీ రఫీయొద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, డాక్టర్ మండల మాజీ అధ్యక్షులు ఎల్లమయ్య, లింగంపేట్ టౌన్ ప్రసిడెంట్ ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పత్తుద్దీన్, దురిశెట్టి అశోక్, కొమ్ముల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పీర్ సింగ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోలగారిరాజు, యూత్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్, బుర్ర రామకృష్ణగౌడ్, సాయిలు, లింగం గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

ప్రమాదవశాత్తు కుంటలో పడి రైతు మృతి


మృతి చెందిన దశరథ్

నవతెలంగాణ-పిట్లం

ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడి రైతు మృతి చెందిన ఘటన మండలంలోని కారేగావ్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రాజు కథనం మేరకు.. కారేగావ్ గ్రామానికి చెందిన బేగారి దశరథ్ (52) శనివారం ఉదయం 10 గంటల సమయంలో గ్రామ శివారులో గల చిన్న కుంట వద్దగల తన పొలానికి చిన్న కుంట నుండి నీళ్లు పారిస్తుండగా.. ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడి మరణించినట్లు తెలిపారు. మృతుడి భార్య లింగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య


రామగోండ (ఫైల్)

నవతెలంగాణ-నసురుల్లాబాద్

అంకోల్ తండా శివారులోని అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అంకోల్ గ్రామానికి చెందిన కుర్మ రామగోండ(40) శనివారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాన్సువాడ పోలీసులు మొబైల్ ఫోన్ ఆధారంగా అటవీ ప్రాంతంలో సిగ్నల్‌ను గుర్తించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

24న జిల్లా స్థాయి ఫోక్ డ్యాన్స్ పోటీలు

నవతెలంగాణ-బోధన్

జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో 24వ తేదీన విద్యార్థులకు జిల్లా స్థాయి ఫోక్ డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎయిడెడ్ పాఠశాలల, కేజీబీవీ పాఠశాలలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఈ ఫోక్ డ్యాన్స్ పోటీలలో పాల్గొనాలని పేర్కొన్నారు.

ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయండి

- పిడిఎస్‌యు 50వ వసంత సభలో వక్తల పిలుపు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. పిడిఎస్యు 50వ వసంతాల ఆత్మీయ సమ్మేళనం (సభను) కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కర్షక్ బిఈడి కళాశాలలో పిడిఎస్‌యు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్సవ సభను, ఆత్మీయ సమ్మేళనంను పూర్వ జిల్లా అధ్యక్షులు బలరాం చవాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన పిడిఎస్యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి.నర్సింహులు, మాజీ జిల్లా సహాయ కార్యదర్శి బాలరాం చవాన్, జగన్నాద్, శ్యామ్‌రావు మాట్లాడుతూ.. కోట్లాది మందిలో చలనాన్ని అందించి పోరుబాటలో నడిచిన సంస్థ పీ.డీ.ఎస్.యు అని అన్నారు. ఈ నెల 30న రాష్ట్ర స్థాయిలో ఓయూలోని ఆడిటోరియంలో జరిగే సభకు విద్యార్థులు, పూర్వ ప్రస్తుత పీడీఎస్‌యు నాయకులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు.

వార్షికోత్సవ సభ పోస్టర్స్ ఆవిష్కరణ..

సభలో పిడిఎస్‌యు 50వ వార్షికోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. సభలను విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ప్రస్తుత పిడిఎస్‌యు అధ్యక్షులు సురేష్, పిడిఎస్‌యు మాజీ నాయకులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎస్సీ గురుకుల పాఠశాలను లింగంపేట్‌కు తరలించాలి

- ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రానికి మంజూరు అయిన ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను కామారెడ్డి (దేవునిపల్లి) నుండి లింగంపేట్‌కు తీసుకురావాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఆదివానం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి లెగ్గల రాజు మాట్లాడుతూ లింగంపేట్ మండలానికి ఎస్సీ గురుకుల పాఠశాల 2016లో మంజూరు అయినట్టు వివరించారు. కానీ ఇక్కడ వసతులు లేకపోవడంతో కొన్ని ఇతర అనివార్యకారణాల వలన కొన్ని రోజులు తాడ్వాయి మండలంలో కొనసాగించి ఆ తర్వాత కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల దేవునిపల్లిలో ప్రవేట్ అద్దె భవనానికి తరలించారని తెలిపారు. అక్కడ సరియైన సౌకర్యాలు లేవనే కారణం చేత సుమారు నాలుగు సంవత్సరాలు ఇంటర్మీడియట్ తరగతులకు నోచుకోక అప్ గ్రేడ్ కాలేకపోయిందని తెలిపారు. దీనివలన సుమారు షెడ్యూల్ కులాలకు చెందినటువంటి విద్యార్థులు 95శాతం, మిగతా కులాలకు చెందిన విద్యార్థులు సుమారు 5శాతం నష్టపోతున్నారని తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు లెగ్గేల రాజు, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు నెల్లూరి గంగారం, ఉపాధ్యక్షులు భూపతి, కార్యదర్శి వివేకానంద, కోశాధికారి, బాలయ్య సాయిలు, ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ప్రసాద కల్తీపై పలువురు ఆగ్రహం


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-కోటగిరి

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో పశువుల కొవ్వు, కల్తీ నూనెల వినియోగం జరిగినట్టుగా ల్యాబ్ రిపోర్టులు వచ్చినందున ఈ కల్తీకి కారణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని బీజేపీ మండలాధ్యక్షుడు ఏముల నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాధర్ దేశాయ్ డిమాండ్ చేశారు. హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి సభ్యులు, హౌగిరి రావు దేశాయ్, బిజెపి సీనియర్ నాయకులు పుల్లెల మోహన్‌రావు, కర్నే గజేందర్, భూమయ్య మామిడి రాయుడు, పత్తి సతీష్, ఎడ్డేడి హన్మాండ్లు, తెల్ల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ బీబీ పాటిల్

నవతెలంగాణ-మద్నూర్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వాసవి హైస్కూల్లో మెగా ఆరోగ్య శిబిరాన్ని జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార ముఖ్య అతిథులు హాజరై భారత్ మాత చిత్రపటానికి పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా ఆరోగ్య శిబిరం ప్రజల ఆరోగ్యాలకు ఎంతో మేలు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తుకారం, పార్టీ ముఖ్య నాయకులు కృష్ణ పటేల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యా వాలంటీర్‌కు ఘన సన్మానం


వాలంటీర్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని మంధర్న గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యావాలంటీర్‌గా పనిచేస్తున్న వాగ్మారే శైలజను పాఠశాల హెచ్ఎం రవిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడం వలన ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో ఇప్పటికి ఉపాధ్యాయులను కేటాయించకపోవడంతో గత నాలుగు సంవత్సరాలుగా శైలజ విద్యా వాలంటీర్‌గా పని చేస్తున్నారని తెలిపారు. ఆమె సేవలను తాము మరవలేమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, హూన్స సొసైటీ చైర్మెన్ మందర్న రవి, రమేష్, స్కూల్ చైర్మన్ సుస్మిత నాగూరావు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు


పీసీసీ అధ్యక్షుడిని కలిసన ఎస్సీ సెల్ అధ్యక్షుడు

నవతెలంగాణ-సదాశివనగర్

పీసీసీ అధ్యక్షులుగా నియామకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మండల నాయకులు గాంధీభవన్లో కలిశారు. మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముఖ్య నేతల సమావేశంలో కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి డివిజన్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా బాసెట్టి నాగేశ్వర్

నవతెలంగాణ-కామారెడ్డి

ఆర్యవైశ్య మహాసభ కామారెడ్డి డివిజన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడిగా ఎన్నికైన భాషెట్టి నాగేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా దుద్దల ప్రసాద్, కార్యవర్గ సభ్యుడిగా తాటిపల్లి రమేష్, సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా పబ్బ యాదగిరిని జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారన్నారు. తమ ప్రమాణ స్వీకారం కార్యక్రమం సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో ఉంటుందని జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ హాజరు కావాలని ఆయన ఆర్యవైశ్య సభ్యులను కోరారు.

శ్రీ ఓం గణేష్ మండలి వద్ద మహా అన్న ప్రసాదం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని శ్రీ ఓం గణేష్ మండలి వద్ద ఆదివారం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని గణేష్ మండలి నిర్వాహకులు నిర్వహించారు. ఈ అన్న ప్రసాదానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ నెల 30న చలో హైదరాబాద్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ నెల 30ను హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ పిలుపునిచ్చారు. అదివారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ సర్కారు కార్మికుల పట్ల చట్టాలను మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ సర్కారుకు డిమాండ్ చేస్తున్నామని వివరించారు. మూడు నేర చట్టాలను రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికులను కేజీబీవీ కార్మికులను వివోసి కార్మికులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నాణ్యమైన తునికాకు, తంబాకు, దారము సరిపడేటట్టు ఇవ్వాలని యజమానులకు డిమాండ్ చేస్తున్నాట్లు పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సుప్రియ, శైలజ, మౌనిక, ప్రవంతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్‌కు తరలిరండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్లతో తెలంగాణ ప్రగతిశీల రిక్షా పుల్లర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని శ్రద్ధానంద్ గంజిలో ఆదివారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షులు వకీల్, కార్యదర్శి రైస్ కార్మికుల హక్కులకోసం చేసే ఆందోళనలను నిర్వహించకుండా ఉండేందుకు న్యాయ చట్టాలలో మార్పులను చేసిందని అన్నారు. 2016లో సుప్రీంకోర్టు రూ.16 వేల నెలసరి కనీస వేతనం ఉండాలని తీర్పునిచ్చినా అమలుకు సర్కారు పూనుకోలేదన్నారు. రిక్షా వర్కర్లకు అసంఘటిత కార్మికులుగా గుర్తించి ఉపాధి హామీని సంక్షేమ పథకాలని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంజు, గఫార్, షేక్ హబీబ్, దావూద్, అల్తాఫ్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

- **అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్**

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ అన్నారు. ఆదివారం భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల కింద మంత్రిమండలి సమావేశంలో తీర్మానించిన అంశాలలో మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, హ్యాండ్లూమ్ సంస్థకు కొండా లక్ష్మణ్ పేరు పెట్టడం స్వాగతిస్తున్నామని, కానీ తెలుగు యూనివర్సిటీ అంటేనే గుర్తుకు వచ్చే పొట్టిశ్రీరాములు పేరు మార్పును రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలనీ సూచించారు. ఎందుకంటే పొట్టిశ్రీరాములు ఒక రాష్ట్ర నాయకులు కాదు జాతీయ నాయకులు స్వతంత్ర పోరాటంలో గాంధీతో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని, దళితుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు దళితులను గుడులలోకి ప్రవేశింపచేయాలనీ నిరాహార దీక్ష చేసి మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసిన మహనీయులు పొట్టి శ్రీరాములని తెలిపారు. ప్రతేక ఆంధ్రరాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి అని, అలాంటి జాతీయ నాయకుని పేరు మార్చడం అనేది స్వాతంత్ర సమరయోధులను, జాతీయ నాయకులను అవమానించడమే అవుతుందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తెలుగు వారి మనోభావాలు దెబ్బతినకుండా ఈ విషయంలో పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సురవరం ప్రతాపరెడ్డి అంటేనే రాజకీయ, సాంఘిక చైతన్యానికి గుర్తుకు వచ్చే పేరు అని, వారు పత్రిక సంపాదకులు, పరిశోధకులు, పండితులు, రచయిత, క్రియాశీలక, ఉద్యమకారునిగా నిజాం నిరంకుశ పాలనలో తెలుగు వారిపై జరుగుతున్నా అఘాత్యాలను, అవమానాలకు వ్యతిరేకంగా తన కలంతో ప్రజలను చైతన్యం చేసిన మహనీయులు సురవరం ప్రతాపరెడ్డి అని తెలిపారు. అలాంటి మహనీయుని పేరు ప్రతేక తెలంగాణ ఉద్యమనికి ప్రాణం పోసిన ఉస్మానియా యూనివర్సిటీకి పెట్టాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కాబట్టి అలాంటి నిజాం పేరు మర్చి సురవరం పేరు పెట్టాలని అన్నారు. అలాగే తెలంగాణ ప్రజల ఆకాంక్ష, అస్తిత్వానికి ప్రతీకలైన జిల్లాల పేర్ల మార్పుపై అసెంబ్లీలో ప్రస్తావించినట్లుగా హైదరాబాద్‌ను భాగ్యనగర్‌గా నిజామాబాద్‌ను ఇందూర్‌గా ఆదిలాబాద్‌ను ఎదులాపురంగా మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా మహబూబాబాద్‌ను మానుకోటగా వరంగల్‌ను ఓరుగల్లుగా జిల్లాల పేర్ల మార్పుపై కూడా వెంటనే మంత్రిమండలి సమావేశం అయ్యి ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నేడు వాహనాల వేలం

నవతెలంగాణ-ఆర్మూర్

డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నేడు పలు కేసులలో పట్టుబడిన మూడు వాహనాలను వేలం వేయడం జరుగుతుందని పట్టణ ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్ ఆదివారం తెలిపారు. ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు, ఈ వేలంపాట ఉదయం 11 గంటలకు నిర్వహించబడునని తెలిపారు. పాల్గొనేవారు 20శాతం డబ్బులు జమ చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి మరో ఇద్దరు ఝలక్

- **ఇద్దరు కీలక నేతల జంప్**
- **ఒకరు మాజీ డిప్యూటీ మేయర్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్..?**

నవతెలంగాణ-కంఠేశ్వర్

స్థానిక ఎన్నికల సమయం సమీపిస్తున్న ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మరో ఝలక్ తగలబోతుంది. ఇద్దరు కీలక నేతలు పార్టీని వీడి ఎంఐఎం పార్టీలో చేరనున్నట్లు ప్రచారం జరిగింది. మాజీ డిప్యూటీ మేయర్ మీర్ మజాజ్ అలీ, మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ ఫయాజ్, అమర్ బీఆర్ఎస్‌ను విడనున్నారు. వారు ముగ్గురు యంఐయం పార్టీలో చేరనున్నారని అనుకుంటున్న లోపే ఆదివారం ఎంఐఎం పార్టీ అధినేత అసదొద్దీన్ ఒవైసీని కలిసినట్టు తెలిసింది. ప్రస్తుతం ఆయన సమక్షంలో దారుస్సలాంలో పచ్చ కండువా వేసుకొన్నారుని ప్రచారం కొనసాగుతుంది.

మండల్ లెవెల్ గేమ్స్‌లో సత్తా చాటిన నలంద విద్యార్థులు



విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హై స్కూల్ విద్యార్థులు గత 19 తేదీ నుంచి 21 వరకు జరిగిన అర్బన్ మండల్ లెవెల్ క్రీడల్లో సత్తా చాటారని నలంద యాజమాన్యం ఆదివారం తెలిపారు. బాయ్స్ జూనియర్స్ వాలీబాల్ విభాగంలో, బాయ్స్ సబ్ జూనియర్ కబడ్డీ విభాగంలో విన్నర్స్‌గా గెలిచారు. బాయ్స్ సబ్ జూనియర్ ఖోఖో, బాయ్స్ జూనియర్స్ ఖోఖోలో రెండవ స్థానంలో నిలిచారు. మార్చ్ ఫాస్ట్‌లో రెండవ స్థానం గెలిచారు. ఇదేవిధంగా అథ్లెటిక్స్‌లో కూడా విద్యార్థులు కొందరు మొదటి, రెండవ స్థానంలో గెలిచారని తెలిపారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడలు ఎంతో ముఖ్యమని, వారి మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయనీ తెలిపారు. క్రీడా స్ఫూర్తిని చూపించిన విద్యార్థులను సన్మానించారు. నలంద విద్యార్థులు చక్కటి క్రీడా స్ఫూర్తిని చూపించడానికి కారణమైన పిఈటి అంజాత్, సమతలను విద్యార్థుల సమక్షంలో సత్కరించారు.

తైక్వాండో వ్యక్తిగత రక్షణకు ఉపయోగం



క్రీడాకారులకు బెల్టులు ప్రదానం చేసిన పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తైక్వాండో ఆట వ్యక్తిగత రక్షణ చాలా ఉపయోగపడుతుందని తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ బస్వ లక్ష్మీ నరసయ్య అన్నారు. నగరంలో తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ జరిగింది. నగరంలోని వినాయక్ నగర్‌లోని బస్వ గార్డెన్‌లో తైక్వాండ క్రీడాకారులు 80 మంది తమ ప్రతిభను ప్రదర్శించి పలురకాల బెల్టులు సాధించారు. ఈఅమేచూర్ తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ బస్వ లక్ష్మీ నరసయ్య, ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 80 మంది క్రీడాకారులు తన ప్రతిభను చూపి బెల్ట్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒలంపిక్ చైర్మన్ లింగన్న నిజామాబాద్ డిస్ట్రిక్ట్ లోనే ఒలంపిక్ నుంచి గుర్తింపు పొందిన అసోసియేషన్ క్రీడాకారులకు ప్రశంసా పత్రాలను అందించి తైక్వాండ్ గ్రేడ్లకు సంబంధించిన పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తైక్వాండో అనేది ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా రక్షణకు కూడా ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి వెంకటరమణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లకు ఘన సన్మానం



డైరెక్టర్లను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన షేక్ ఇమ్రాన్ ఖాన్ (బాల్కొండ), క్యాతం కిషన్ గౌడ్ (జలాల్ పూర్)లను మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీలోని సీనియర్ నాయకులకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవులు రావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ జావిద్, బాల్కొండ మాజీ సర్పంచ్ తౌటు గంగాధర్, బండి మల్లేష్, దివాన్ వెంకటేష్, హరికృష్ణ, మార పురుషోత్తం, సంతోష్ గౌడ్, కుమ్మరి గంగాధర్, గడ్డం రవి, గోపు ఉషన్నతౌటు అరవింద్, పద్మారావు, బిట్టు, అయ్యూబ్ ఖాన్, జహీర్ ఖాన్,సన్నీ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు అవగాహన చైతన్యం తీసుకురావడం కోసం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలు నగరంలోని పలు డివిజన్ పరిధిలో కొనసాగుతున్నాయి. అదివారం మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ ఆదేశాల మేరకు శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొని ర్యాలీలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తతంగా నిర్వహించారు. 44వ డివిజన్ పరిధిలో జీవిపి పాయింట్‌ను శుభ్రం చేశారు. నాందేవాడ చౌరస్తాలో జీవిపి పాయింట్‌ను తొలగించారు. రఘునాథ చెరువు, మినీ ట్యాంక్ బద్ధ ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారులు సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, అదేవిధంగా పల్లె డివిజన్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పరిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ నీలకంఠేశ్వర వాకర్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛ హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ హి సేవ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, శ్రీకాంత్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: తడి, పొడి చెత్తను వేరు చేస్తున్న కార్మికులు

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్



బొజ్జ ఎర్రన్న (ఫైల్)

నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తికి మతిస్థిమితం సరిగా లేక అదృశ్యమైనట్లు ఎస్‌హెచ్‌ఓ విజయ్ బాబు శనివారం తెలిపారు. ఎస్హెచ్ఓ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మధ్యాహ్న సమయంలో అనంతపేట్ గ్రామం పొనుకల్ మండలం నిర్మల్ జిల్లాకు చెందిన బొజ్జలక్ష్మి, ఆమె భర్త బొజ్జ ఎర్రన్న (55) కొన్ని రోజులుగా మతిస్థిమితం సరిగా లేనందువలన నిజామాబాద్‌లోని ఖలీల్వాడిలోని కేశవులు హాస్పిటల్‌కి చికిత్స నిమిత్తం వచ్చారు. ఈ క్రమంలో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా హాస్పిటల్ నుంచి వెళ్లిపోయాడు. బొజ్జ ఎర్రన్న ఎత్తు 5 అడుగులు, ఎర్రటి చొక్కా, ధోతి ధరించి ఉన్నాడు. తెలుగు మాట్లాడుతాడు. ఆయన భార్యఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ విజయ్ బాబు తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



సర్వే చేస్తున్న మున్సిపల్ సూపర్వైజింగ్ అధికారి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ, సంజీవయ్య కాలనీలో గల పోలింగ్ బూత్లను మున్సిపల్ సూపర్వైజింగ్ అధికారి ప్రభుదాస్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో సంబంధిత బిఎల్ఓలకు పలు సూచనలు తెలియజేశారు. ఆ ప్రాంతంలో ఉన్నటువంటి పోలింగ్ బూత్ 111, 112, 113, 114, 115, 127, 128, 129, 134, 136 లను సూపర్వైజింగ్ అధికారి పరిశీలించిన అనంతరం ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఓ, ఏఈ ఆర్వోస్, బిఎల్వోలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన రేవంత్ సర్కార్

- **బీజేపీ నాయకులు**

నవతెలంగాణ-ఆర్మూర్

అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్‌రెడ్డి సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలను మర్చిపోయిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగొట గంగాధర్, బీజేపీ కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ యందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత శాసనసభ ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్ హామీలను మరచి పోయిందని, ప్రజలకు మేలుచేయడం మరచి ప్రజల నడ్డి విరుస్తుందని, ముఖ్యంగా రైతు రుణాలను పూర్తిగా మాఫీచేయడంలో విఫలం అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహా దారుడుగా మాజీ మంత్రి , మాజీ అసెంబ్లీ స్పీకర్, బాన్సువాడ ఎంఎల్ఏ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. మొట్ట మొదటి సలహా రైతు రుణాలను మాఫీ చేసి, పంట పెట్టుబడి సహాయం రైతులకు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి సలహా ఇవ్వవలసిందిగా కోరుతున్నామన్నారు. మీరు రైతు పక్ష పాతిగా నిరూపించుకోవలసిన సమయం ఇదేనని తెలిపారు. మీరు గతంలో వ్యవసాయ మంత్రిగా పనిచేశారు. స్వతహగా మీరు ఒక రైతు కూడ అందుకే రైతు కష్టాలు సీఎం రేవంత్ రెడ్డి, కంటే ఎక్కువగా మీకే తెలుసు కాబట్టి ఉమ్మడి జిల్లా సీనియర్ మంత్రిగా, రైతు బాధలు అర్థం చేసుకొని రుణాలను మాఫీ చేసి, పెట్టుబడి సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. లేకుంటే రైతులతో కలసి ఉద్యమాన్ని ఉధతం చేస్తామని తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్, ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు, కార్యదర్శి అరె రాజేశ్వర్, కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు చిట్టీ భజన్న, అధ్యక్షులు కాపెల్లి లింగం, తేలు ఒడేన్న, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- **మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా**

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న అన్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ రేషన్ షాపులో మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే సిలిండర్ సబ్సిడీ పత్రాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి . కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని చెప్పారు.కార్యక్రమంలో రేషన్ డీలర్ అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా ఊర పండుగ



ఊర పండుగ నిర్వహిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఘన్పూర్‌తోపాటు పలు గ్రామాల్లో, ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లితోపాటు అయా గ్రామాల్లో గ్రామభివృధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఊర పండగను ఘనంగా నిర్వహించారు. పాడి, పంటలు బాగుండాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పండగ నిర్వహిస్తామని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ముడుపు వేసి, శుక్రవారం భూలక్ష్మీకి పండగ చేశామన్నారు. దేవుళ్ళు చేసి వాటిని ఆదివారం గ్రామం మధ్యలో పెట్టి పూజలు చేశారు. తర్వాత దేవువుళ్లను ఊరేగింపుగా తీసుకుని వెళ్లి గుడిలో ప్రతిష్ట చేశారు. పండుగలో గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో క్వార్టర్ ఫైనల్‌కు చేరిన జిల్లా జట్లు



క్వార్టర్ ఫైనల్‌కు చేరిన జిల్లా జట్లు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 21 నుండి 23 వరకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ క్రీడ మైదానం రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న 10వ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు పెద్దపల్లి జట్టుపై 11-0, హనుమకొండ జట్టుపై 4-0,నిర్మల్ జట్టుపై 11-0, కరీంనగర్ జట్టు పై 10-0 గెలుపొంది ఫుల్ విన్నర్ గా నిలిచి క్వాటర్ ఫైనల్ కు చేరినట్టు జిల్లా సాఫ్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి,. ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగా మోహన్ ఆదివారం తెలిపారు. బాలుర జట్టు వరంగల్ జట్టుపై 12-0, మహబూబాబాద్ జట్టుపై 10-0, సిద్దిపేట్ జట్టుపై 10-0, కరీంనగర్ జట్టుపై 11-0 తో గెలిచి ఫుల్ విన్నర్ గా నిలిచి క్వాటర్ ఫైనల్‌కు బాల బాలికల జట్లు చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా జట్టు క్రీడాకారులు ఉమ్మడిగా కృషిచేసి జట్టును ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేయాలని అన్నారు. జట్టుకు కోచ్ మేనేజర్లుగా రాజ్ కుమార్, ఈ.నరేష్, ఎం సుజాత, భూలబాయ్ వ్యవహరించినట్లు తెలిపారు.

ఏఎంసీ డైరెక్టర్‌గా ఎస్.వెంకటేశ్వర రావు

నవతెలంగాణ-మాక్లూర్



మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర రావు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. సీనియర్ నాయకుడిగా ప్రజా క్షేత్రంలో ఉంటు ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుడిగా పేరు సంపాదించుకున్నారు. కష్ట కాలంలో కూడా మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ, క్షేత్ర స్థాయిలో పార్టీ ని ముందుకు తీసుకెళ్లారు. ఈ అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో వెంకటేశ్వర రావు మరి న్ని పదవులు చేపట్టాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకున్నారు.

ఘనంగా కట్ట మైసమ్మ, దొంతుల మైసమ్మ పండుగ



పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో గ్రామ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ, దొంతుల మైసమ్మ పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్దచెరువు ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నిండి అలుగు వెళ్లడంతో గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. గ్రామ ప్రజలందరూ అన్ని కుల సంఘాలు కలిసి కట్టపై ఉన్న కట్టమైసమ్మ కట్ట కింద ఉన్న దొంతుల మైసమ్మ పండుగలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పంటలు పుష్కలంగా పండాలని బాగుండాలని గ్రామ కట్ట మైసమ్మకు, దొంతుల మైసమ్మకు మొక్కుకున్నారు. కార్యక్రమంలో అన్ని కుల సంఘాల సభ్యులు, గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిదులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం సెప్టెంబర్ 23, 2024 www.navatelangana.com

విచారణ చేపట్టి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా కొంత మంది అభ్యర్థులు వివిధ పాఠశాలలో నియమించబడ్డారని, ఈ నియామకాలు, నకిలీ సర్టిఫికెట్లపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డీఈవో దుర్గాప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యాసంచాలకులు రాతపూర్వక ఆదేశానుసారం జిల్లాలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గ్లోబల్ ఫౌండేషన్ వారి సేవలు ఉచితంగా పొందాలని తెలిపామని పేర్కొన్నారు. కానీ రెండు రకాల గ్లోబల్ ఫౌండేషన్ లెటర్ హెడ్‌పై అభ్యర్థులు విద్యాశాఖకు సంబంధం లేకుండా నియమించబడిన అభ్యర్థులపై అనేక ఆరోపణలు వెలుబడ్డాయని తెలిపారు. విచారణ చేయగా కొంతమంది అభ్యర్థుల సర్టిఫికెట్లు నకిలీ పత్రాలు అని తేలిందని, ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. వారి ఆదేశానుసారం, గ్లోబల్ ఫౌండేషన్ సీఈవో బాబర్‌పై, ఆర్. రాజుపై సంబంధిత పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులు బుక్ చేసినట్టు తెలిపారు. వారిపై విచారణ చేపట్టాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్టు పేర్కొన్నారు.

ఎస్సై ఉద్యోగం సాధించిన అజయ్‌కి సన్మానం

నవతెలంగాణ-మోపాల్



మండలంలోని భైరాపూర్ గ్రామానికి చెందిన మూడు అజయ్ ఇటీవల కాలంలో ఎస్ఐ ఉద్యోగం సాధించిన సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ అనిత ప్రతాప్, యువకులు గ్రామ పెద్దలు ఆయనకు ఆదివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ అజయ్‌ని యువకులు ఆదర్శంగా తీసుకుని ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. తమ పిల్లలు ప్రయోజకులు అయినప్పుడే తల్లిదండ్రులకు గర్వంగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జలంధర్, లక్ష్మణ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

డీ-68 కాలువ కబ్జా

- కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం
- కాలువను వదలని ప్రయివేట్ సంస్థలు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- హైడ్రా తేవాలని స్థానికుల అభిప్రాయం

నవతెలంగాణ-మాక్లూర్

ప్రభుత్వ భూములను ప్రయివేట్ సంస్థలు యథేచ్ఛగా కబ్జాలు చేసుకొని తమ అధీనంలో ఉంచుకుంటున్నాయి. మరి కొంత మంది కాలువ భూమిని కబ్జా చేసి తమ భూమితో పాటు అమ్ముకొని కోట్లు దండుకుంటున్నారు. దీనితో కాలువ కనుమరుగైపోయింది. ఓ ప్రయివేట్ సంస్థ కాలువ భూమిని కబ్జా చేసి కాలువను కుదించి డ్రైనేజీలు నిర్మించి వాడుకుంటున్నారు. మరి కొందరు కాలువలో ప్రహరీ నిర్మించడంతో వర్షా కాలం వచ్చిందంటే కాలువలో వెళ్ళాల్సిన వరద నీరు రోడ్లపై వచ్చి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తుంది. గత సంవత్సరం కాలువలో పడి వ్యక్తి మృతి చెందారు. మండలంలోని దాస్ నగర్ సమీపంలో గల నిజాంసాగర్ కెనాల్ డీ68 నుంచి మానిక్ బండారు శివారులో గల పెద్ద వాగు బ్రిడ్జి వరకు కాలువ కబ్జాకు గురైంది. కాలువపై ప్రహరీ గోడలు సైతం నిర్మించారు. కాలువను డ్రైనేజీలు చిన్నగా నిర్మించి వదిలేశారు. దీనిపై సంబంధిత ఇరిగేషన్ అధికారిని ఏఇ దివ్యభారతిని వివరణ కోరగా తమకు ఏమి తెలియదని డీఇని అడిగి తెలుసుకోవాలని సమాధానం ఇచ్చారు. అంతే కాకుండా ఓ పేపర్‌పై దరఖాస్తు చేసుకుంటే వివరాలు అందిస్తామని తెలిపారు. తహశీల్దార్‌కు సర్వే చేయాలని దరఖాస్తు చేసినట్లు చెప్పారు. అంటే నాలుగు సంవత్సరాలుగా మండలంలోని ఏఇ గా విధులు నిర్వహిస్తున్న సరైన సమాచారం అధికారులవద్ద లేకపోవడం బట్టిచూస్తే వారు చేస్తున్న పనుల తీరు అర్థమౌతుంది. ఇక్కడ ఉన్న అక్కడ ఉన్నామంటూ మండలానికి సరిగ్గా రాకపోవడంతో వారికి మండలంలోని ఎక్కడ ఏమి ఉందో తెలియడం లేదనీ స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రయివేట్ వ్యక్తులతో కుమ్మక్కై, మామూళ్లకు అలవాటై ఇలాంటి సమాచారం ఇస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఉన్నత అధికారులు సంబంధిత అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కోట్ల విలువ చేసె ప్రభుత్వ భూమి కబ్జా...

మండలంలోని దాస్ నగర్ నుంచి మానిక్ బండారు బ్రిడ్జి వరకు కోట్ల విలువ చేసే భూమిని ప్రయివేట్ సంస్థలు కబ్జా చేసి వాడుకొంటున్నాయి. నవభారత స్కూల్ మధ్యలో గల కాలువ పూర్తిగా కబ్జాకు గురైంది. అందులో కాలువకు బదులు మీటర్ వెడల్పుతో డ్రెయినేజీ నిర్మించి మిగతా భూమిని కబ్జా చేశారు. వీఆర్ఇసి కళాశాల, పెట్రోల్ బ్యాంక్, నవ్య భారతి స్కూల్, రైస్ మిల్, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాలువను కబ్జా చేసి వాడుకుంటున్నారు. దీంతో కాలువ పూర్తిగా కనుమరుగై కనిపించ కుండా పోయింది.

నాసిరకంగా కాలువ నిర్మాణం..

మానిక్ బండారు నుంచి పెద్దవాగు వరకు కాలువను నాసిరకంగా నిర్మించడంతో వర్షాల వల్ల వచ్చిన వరద నీరు రోడ్లపై పారుతున్నాయి. వర్షా కాలం వచ్చిందంటే మానిక్ బండారు చౌరస్తా వద్ద చెరువులను తలపిస్తుంది. ఈ కాలువలో గత సంవత్సరం ఓ వ్యక్తి పడి కొట్టుకుపోయి మూడు రోజుల తరువాత శవం దొరికిన సంఘటన జరిగింది.





కబ్జాకు గురైన కెనాల్

ఎకరానికి రూ. ఏడు కోట్లు...

దాస్ నగర్ నుంచి మానిక్ బండారు జాతీయ రహదారి పక్కన ఎకరానికి సుమారు రూ. ఏడు కోట్లు పలుకుతుంది. కాలువ భూమి సుమారు మూడు ఎకరాలు వరకు ఉంటుందని స్థానికులు తెలుపుతున్నారు. అంటే రూ.21 కోట్ల భూమి కబ్జాకు గురైనట్లు తెలుస్తోంది.

హైడ్రా మాదిరిగా కబ్జా భూములను కాపాడాలి
- సిపిఎం జిల్లా నాయకులు కొండ గంగాధర్

హైదారాబాద్‌లో హైడ్రా మాదిరిగానే నిజామాబాద్‌లో కూడా ప్రభుత్వ భూములను కబ్జాలనుండి కాపాడాలి. ప్రయివేట్ సంస్థలు కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకోవాలి.

మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు
- తహసిల్దార్ శేఖర్

కబ్జాకు గురైన కాలువ భూమిపై తహశీల్దార్ శేఖరును వివరణ కోరగా తమకు ఎవ్వరూ కూడా సర్వే చేయాలని సమాచారం గానీ దరఖాస్తు గానీ ఇవ్వలేదని తెలిపారు.

నేటినుండి ఇంటర్ స్కూల్ టోర్నమెంట్

నవతెలంగాణ-జక్రాన్ పల్లి

నేడు మండల కేంద్రంలో ఇంటర్ స్కూల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లింగన్న ఆదివారం తెలిపారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలల విద్యార్థులు ఇంటర్ స్కూల్ టోర్నమెంట్‌కు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే 23న విచ్చేయుచున్నారని, మండలంలోని అన్ని గ్రామాల వారు హాజరుకావాలని తెలిపారు.

ఆర్యవైశ్య రాజకీయ విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులుగా శ్రీనివాస్

నవతెలంగాణ-రామారెడ్డి

ఆర్యవైశ్య జిల్లా రాజకీయ విభాగం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షునిగా రామారెడ్డి గ్రామానికి చెందిన పడిగల శ్రీనివాస్‌ను నియమించినందుకు ఆర్యవైశ్య సంఘం పాలకవర్గ సభ్యులకు ఆదివారం పడగల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్య వైశ్యులలో పేదల అభివృద్ధితోపాటు రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

పిడిఎస్‌యూ ఉద్యమకారుల ఫ్యాక్టరీ

- ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రగతీశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) పూర్వ ప్రస్తుత విద్యార్థి మిత్రుల ఆత్మీయ సమ్మేళనం శనివారం రాత్రి నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సభలో పిడిఎస్‌యు పూర్వ ప్రస్తుత విద్యార్థి మిత్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు పిడిఎస్‌యు సంస్థ నుండి వచ్చారన్నారు. అందుకే పిడిఎస్‌యు ఉద్యమకారుల ఫ్యాక్టరీ అన్నారు. ఇందులో పనిచేసే విద్యార్థులు ఉద్యమాల్లోనే కాదు, చదువులోనూ చురుకుగా ఉంటారన్నారు. మతోన్మాదం, సామ్రాజ్యవాదం పెనవేసుకుని దేశాన్ని, దేశ ప్రజలను సంక్షోభంలోకి నెడుతున్న సందర్భంలో పిడిఎస్‌యు చారిత్రక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. పిడిఎస్‌యు స్వర్ణోత్సవ సభలు అందుకు వేదిక కావాలన్నారు. సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే పిడీఎస్‌యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని పూర్వ, ప్రస్తుత విద్యార్థి మిత్రులు పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో అరుణోదయ, ప్రజా కళాకారులు సిర్ప లింగం తదితరులు పాటలు పాడి సమావేశాన్ని ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు పూర్వ నాయకులు నర్సింలు, శివరాజు సాయికుమార్, రామ్మోహన్ రావు, రవీందర్, సుధాకర్, చంద్రశేఖర్, సుధారాణి, సంధ్యారాణి, సీతయ్య, సత్యనారాయణ, ప్రేమ్ సింగ్ అరవింద్, భాస్కర స్వామి, బషీర్, రాజు, అజయ్, బీక్ సింగ్, ప్రగతి, కల్పన, కుమార్, గంగారాం, గంగాధర్, నారాయణ, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్,నజీర్,మహిపాల్, సృజన్, శివకుమార్,రాజేష్ బబిత్ రాజు, నాగేష్, భాను, నవ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు విమర్శలు మానుకుని అభివృద్ధికి చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టకుండా ప్రజాపాలన దరఖాస్తులను పరిష్కరించకుండా, ఆరు గ్యారెంటీ స్కీంలను నెరవేర్చకుండా విమర్శించే నాయకులను ప్రతి విమర్శలు చేయటం తగదని బీఆర్ఎస్ నాయకులు శక్కరి కొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, పద్మరావు, ఒడ్డెం నర్సయ్య, దాసరి లక్ష్మీనర్సయ్య అన్నారు. ఆదివారం డిచ్ పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ మోహన్ ఎంతో పని చేశారని, కాంగ్రెస్ నాయకులే తెలంగాణ ఉద్యమంలో పని చేయలేదని కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం అర్థరహితమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళలకు 4 వేల పెన్షన్ ఇస్తానని చెప్పి ఇంతవరకు నెరవేర్చలేదని, రైతు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో ఎక్కడ జరగలేదని, తల్లి తెలంగాణ విగ్రహం పెట్టిన చోట సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం అర్థరహితమని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలు ఇంతవరకు నెరవేర్చలేదని, అమృతాపూర్ గంగాధర్ స్థాయిని మరిచి విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రూప్ రాజకీయాలు పెట్టుకుని విమర్శలు చేస్తే ఊరుకోబోమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకోవడానికి కారణం కాంగ్రెస్ నాయకులా.. కాదా అని వారు ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. యేడాది పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు పూర్తిగా ప్రభుత్వ పాలనపై విస్మయం చెందుతున్నారన్నారు. రాబోవు రోజుల్లో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, మాజీ జడ్పీటీసీ జగన్ మోహన్ ను విమర్శిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రేవంత్రెడ్డి దగా కోరు నాయకుడన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్ర సమితి మెజార్టీ స్థానాలు గెలుపొందుతుందని, కాంగ్రెస్కు చెంపపెట్టు తప్పదన్నారు. సమావేశంలో పార్టీ ప్రతినిధులు మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్, సూదం నాయక్, కుమ్మరి గంగాధర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ)

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కనీస వేతనాలు అమలు కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు, వాటి పరిష్కారాలు, భవిష్యత్తు కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈసందర్భంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పలు అంశాలను చర్చించి తీర్మానాలు చేశామన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు తక్షణమే అమలు చేయాలన్నారు. పని భారం తగ్గించాలన్నారు. జాబ్ చార్ట్, వీక్లీ ఆఫ్ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలకు పెంచి, బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. మోడల్ స్కూల్ సిబ్బందికి కేజీబీవీ పద్ధతిలోనే వేతనాలు ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజేషన్ ప్రక్రియను పరిశీలించాలన్నారు. కనీస వేతనాల అమలులో ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తే, ఆందోళనలను ఉధృతం చేసి, సమ్మెకు వెళ్తామన్నారు. సమావేశంలో ఐ.ఎఫ్.టీ.యు జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తెన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, కేజీబీవీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరి, జిల్లా అధ్యక్షురాలు హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి సుమలత జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంతి సంధ్య సహాయ కార్యదర్శి సుజాత దివ్య కోశాధికారి శోభ నాయకులు రాధ, లత రమ, శారద, సరోజ, సుమలత, ఉమా, సుమలత, సరస్వతి, అరుణ, జ్యోతి, విక్టోరియా, సునీత, పాల్గొన్నారు.

ఆర్మూర్ ఏఎంసీ పీఠం ఎవరిదో?

- పదవిపై తీవ్ర ఉత్కంఠ
- పోటీలో పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

మార్కెట్ కమిటీలు, నామినేటెడ్ పదవుల పందేరానికి రంగం సిద్ధమై అప్పుడు ...ఇప్పుడు ...అంటూ ఊరిస్తూ వచ్చిన ఆరెళ్ళ సుదీర్ఘకాలం తర్వాత నిజామాబాద్, వేల్పూర్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీలను ప్రభుత్వం ప్రకటించడంతో పట్టణ ఏఎంసి పదవిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

జిల్లాలో...

జిల్లా కేంద్రంతో పాటు ఆర్మూర్, బోధన్, వర్ని, కోటగిరి, కమ్మర్పల్లి, వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. 2016 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు చైర్ పర్సన్ స్థానాలను కేటాయిస్తూ మొట్ట మొదటిసారిగా రిజర్వేషన్ పద్ధతిని ప్రారంభించింది. ఈ మేరకు 7 మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు ఖరారై నియామకం చేపట్టారు.

బోధన్‌కు ఎస్సీ మహిళ, నిజామాబాద్‌కు జనరల్, ఆర్మూర్ బీసీబి, వర్ని జనరల్ మహిళ, కమ్మర్‌పల్లి ఎస్టి, కోటగిరి జనరల్ మహిళ, వేల్పూర్ జనరల్ రిజర్వేషన్లు ఖరారు అయినవి.

1965 జూలై 6న నెలకొల్పిన వ్యవసాయ మార్కెట్ యార్డ్....

పట్టణంలో 1965 జులై 6న వ్యవసాయ మార్కెట్ యార్డును నెలకొల్పారు. 1992 నుంచి పాలకవర్గాన్ని నామినేట్ చేయడం ప్రారంభించారు. 8 మండలాలను చేర్చుతూ ప్రారంభమైన వ్యవసాయ మార్కెట్ యార్డును క్రమంగా తగ్గించారు. రెండేళ్ల కాల పరిమతి గల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ పోస్టులను 2015 సంవత్సరం వరకు స్థానిక ఎమ్మెల్యేలు నామినేటెడ్ చేస్తూ వచ్చారు. 2015లో మొట్టమొదటిసారిగా చైర్మన్ ఎన్నికకు రిజర్వేషన్ ప్రక్రియను ప్రారంభించారు. డ్రా పద్ధతిలో రిజర్వేషన్ కేటాయిస్తూ ఏడాది కాలం వాటి పదవి కాలంగా సూచించారు. దీంతో మార్కెట్ కమిటీకి ఐదు పర్యాయాల పాటు రిజర్వేషన్లు ఖరారు చేశారు. మొదటి విడతలో ఓసి జనరల్‌కు, రెండో విడతలో బీసీ బి జనరల్, మూడో విడతలో ఎస్టీ జనరల్, నాలుగో విడతలో ఓసి జనరల్, ఐదవ విడతలో ఎస్సీ జనరల్ కు రిజర్వేషన్లు ప్రకటించారు. రిజర్వేషన్ల ఆధారంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్న యామాద్రి కవిత భాస్కర్‌ను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించడంతో 2019 వరకు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు కొనసాగించారు. అప్పటి నుంచి ఆ స్థానంతో పాటు డైరెక్టర్ పదవులు సైతం ఖాళీగానే ఉన్నాయి.



జిల్లాలో రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ ...

జిల్లాలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందోనన్న చర్చ మొదలైంది. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇట్టెం జీవన్ (ఇస్సపల్లి)తో పాటు పలువురు పోటీ పడుతున్నారు. మరో రెండు రోజుల్లో ఏఎంసీ పాలకవర్గాన్ని ఖరారు చేసనున్నట్లు తెలిసింది. దీంతో మార్కెట్ కమిటీ పీఠం ఎవరికి దక్కుతుందో తేలనుంది.

వర్గీకరణ వద్దు.. కలిసి ఉండటమే శ్రేయస్కరం

నవతెలంగాణ-కోటగిరి

వర్గీకరణ వద్దు.. కలిసి ఉండటమే శ్రేయస్కరమని రాష్ట్ర అభ్యుదయ సోషల్ వర్కర్ దళిత రత్న అవార్డు గ్రహీత బంగారు సాయిలు తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలోని మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. న్యూఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా, మాలల కులస్తులందరికీ మద్దతుగా సభలో ఆయన మాట్లాడారు. మాలలకు మద్దతుగా ఆయన మాట్లాడడం సంతోషకరమని, మాలలకు మద్దతుగా మాట్లాడడం పట్ల మాల మహానాడు మండల అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బేగరి రాములు, పుప్పాల సైదయ్య, పాల గంగారం పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో వానరం మృతి

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని కొడిచర్ల గ్రామశివారులో విద్యుత్ షాక్‌తో వానరం మృతిచెందింది. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తి, భజనలతో అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్నారు.

కళాకారులకు తెరవే సభ్యత్వం అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

పిల్లనగ్రోవి ఫ్లూట్ విద్వాంసుడు కిషన్, పద్యాల పఠణంలో విద్వాంసుడు ప్రభాకర్, కథలు రాస్తున్న ప్రముఖ కథకుడు పూర్ణచంద్రావుకు సీనియర్ సిటిజన్ ఫోరంలో నిర్వహించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ ఆదివారం సభ్యత్వాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరి సేవలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

సుదర్శన్‌రెడ్డిని కలిసిన పాలకవర్గం సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సభ్యులు ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డికి నూతన పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సుదర్శన్ రెడ్డి కూడా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. భవిష్యత్తులో పాలకవర్గం పటిష్టంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, డైరెక్టర్లు జైడి మధులత శ్రీనివాస్, రిక్క ముత్తన్న, నర్సాపురం జీవన్, కిస్టి చిన్న రాజన్న, బాణావత్ రాములు, రొక్కం సంపత్, లక్మ రంజిత్, కోరిపల్లి లింగారెడ్డి, బూత్పురం మహిపాల్, అబ్దుల్ నవీద్, జవ్వాజి శ్రీనివాస్, జొన్నల నడ్పి భూమయ్య, ముచ్కూర్ సొసైటి చైర్మన్ దేవేందర్, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, కమ్మర్ పల్లి కాంగ్రెస్ నాయకులు పాలెపు చిన్న గంగారం, నాగపూర్ అశోక్, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమ్మర్‌పల్లి ఏఎంసీ పాలకవర్గం సభ్యులు

రామారెడ్డి మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యేకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్ష్మాగౌడ్ విన్నపం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్ ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్మోహన్ రావుకు ఆదివారం విన్నవించారు. మండల కేంద్రంలో గంగమ్మవాగు బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయించాలని, గొల్లపల్లి, కన్నాపూర్ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, రామారెడ్డితో పాటు గోకుల్ తండాలో నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించగా, ఆయన డిపో మేనేజర్‌కు చరవాణిలో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు సూచించినట్టు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారని, నీటి సమస్యల పరిష్కారం త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు లక్ష్మా గౌడ్ తెలిపారు.